# సాహితీ స్రవంతి

అక్టోబర్-డిసెంబరు, 2009 సి.పి. బ్రౌన్ అకాడమీ రూ॥ 20



ఈ సంచికలో...

- శ్రీ ఆండాళ్ తిరుప్పావై
- మేలట్టూరు భాగవతమేళ
- కథకుడి ఆంతరంగికం : బుచ్చిబాబు
- శ్రీ పాలగుమ్మి విశ్వనాథంతో ముఖాముఖి
- గోపీచంద్ సాహిత్యతత్త్వం
- సంఘర్షణ : కొనకళ్ల కథ

# సి.పి. బ్రౌన్ అకాడమీ పరిచయం

కాలగతిలో అనేక కారణాల వల్ల దేశభాషలు నిరాదరణకు, నిర్లక్ష్యానికి గురవుతున్న తరుణంలో తెలుగు భాష, సంస్కృతీ వికాసాల్ని ప్రోత్సహించాలనే సంకల్పంతో హైదరాబాద్‌కు చెందిన ఆల్ఫా ఫౌండేషన్ అనే రిజిస్టర్డ్ ఛారిటబుల్ సంస్థ సి.పి. బ్రౌన్ అకాడమీని 2007లో స్థాపించింది.

*అకాడమీ ముఖ్య ఉద్దేశ్యాలు :*

- తెలుగు వారి పిల్లలకు తమ భాషా, సాహిత్య, సాంస్కృతిక వారసత్వ వైభవాన్ని తెలియజెప్పి, వారు తెలుగు భాషాజ్ఞానం పెంచుకొనేందుకు సులభమయిన సరళమయిన బోధనాప్రణాళికలు ఏర్పరచడం.
- తెలుగులో మంచి సాహిత్యాన్ని అందించగల రచయితలను మరియు పరిశోధకులను ప్రోత్సహించటం.
- తెలుగు భాషలో ఉన్న పుస్తకాలను, పత్రికలనూ, పరిశోధన గ్రంథాలనూ సేకరించి 'డిజిటైజ్' చేయటం, ఒక బృహద్గ్రంథాలయం ఏర్పరచి, తెలుగు వారందరికీ అందుబాటులోకి తేవటం.
- తెలుగు భాష, సాహిత్యాలలో జీవితమంతా కృషి చేసి విశిష్ట సేవలందించిన ప్రముఖులకు ఏటేటా "తెలుగు భారతి" పురస్కారం అందించటం.

*సలహా మండలి :*

సి.పి. బ్రౌన్ అకాడమీ ఆశయసాధనలో సహకరించేందుకు, ప్రముఖ సాహితీవేత్తలు సభ్యులుగా ఒక సలహామండలి ఏర్పరచటమయినది.

C.P. Brown ACADEMY

104, నిర్మల్ టవర్స్, మెగాసిటీ నెం. 200, ద్వారకాపురి కాలనీ,
పంజాగుట్ట, హైదరాబాద్ - 500 082. ఫోన్ : 040-23423188
email : info@cpbrownacademy.org website :www. cpbrownacademy.org

# సాహితీ స్రవంతి

సాహిత్య పత్రిక

సంపుటి : 1 సంచిక : 3

అక్టోబర్ - డిసెంబర్, 2009



గౌరవసంపాదకులు
**ఆవుల మంజులత**

అతిథిసంపాదకులు
**శ్రీరమణ**

**సలహా మండలి**

ఆచార్య చేకూరి రామారావు
ఆచార్య కోవెల సంపత్కుమారాచార్య
డా॥ అక్కిరాజు రమాపతిరావు
ఆచార్య కేతు విశ్వనాథరెడ్డి
శ్రీమతి అబ్బూరి ఛాయాదేవి
ఆచార్య జొన్నలగడ్డ వేంకటేశ్వరశాస్త్రి
శ్రీ మల్లాది హనుమంతరావు



**చందా**

❖ విడి ప్రతి :రూ. 20 / US $ 6
❖ సంవత్సర చందా :రూ. 80 / US $ 20

చందా చెక్/డిడి ద్వారా పంపవచ్చు. చిరునామా:
సి.పి. బ్రౌన్ అకాడమీ, 104, నిర్మల్ టవర్స్, మెగాసిటీ నెం. 200, ద్వారకాపురి కాలనీ, పంజాగుట్ట, హైదరాబాద్ – 500 082. ఫోన్ : 040–23423188

Edited, printed and published by
E N Murthy on behalf of
The Alpha Foundation,
C.P. Brown Academy, 104, Nirmal Towers,
Megacity No. 200, Dwarakapuri Colony,
Punjagutta, Hyderabad-500 082, India.
Printed at ICIT Software Centre Private Ltd.
Plot No. 165 & 166(P), Phase-V, IDA,
Jeedimetla, Hyderabad - 500055, India.


# సంపాదకీయం

***2009*** తెలుగు భాషాప్రియులకు చిరస్మరణీయంగా నిలుస్తుంది. పలువురు పెద్దల కృషి ఫలితంగా తెలుగుభాష ప్రాచీనతను లోకం గుర్తించింది. తెలుగు భాషా వికాసానికి కంకణధారియైన శ్రీకృష్ణదేవరాయలు పట్టాభిషిక్తుడై అయిదు శతాబ్దాలు నిండిన వత్సరం యిది. విలక్షణమైన ఆ కవిరాజును, కవిపోషకుని వినమ్రంగా తెలుగుజాతి సంస్మరించుకుంది.

"రా! రమ్మని" జాతి ఎలుగెత్తి పిలిచినట్టు, ఒకేసారి ఇందరు ప్రతిభామూర్తుల శతజయంతులు రావడం ఒక్కసారి పలు నదులకు పుష్కరాలు వచ్చిన చందంగా వుంది. "ఈ దశాబ్దం నాది" అని ధైర్యంగా చాటుకున్న గుండెదిటవు గల మహాకవి శ్రీశ్రీ శతజయంతిని ఏడాదిపొడవునా జరుపుకున్నాం. వన్నె, వాడి తరగని శ్రీకారాలను కళ్లకు అద్దుకున్నాం. తెలుగు కథకు, నవలకు తాత్త్విక ధోరణులు అద్ది, తన ప్రత్యేకతను నిలుపుకున్న త్రిపురనేని గోపీచంద్ నూరవ పుట్టిన రోజుని స్వదేశంలోనేకాదు విదేశాల్లో కూడా జరుపుకోవడం విశేషం. జీవితాన్ని సమాజసేవకు ముఖ్యంగా స్త్రీ జనాభ్యుదయానికి అంకితం చేసిన విదుషీమణి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ నూరు శరత్తులు పూర్తి చేసుకున్నా వారి సేవాఫలాలు ఎందరికో సేద తీరుస్తున్నాయి. కథ, విమర్శ లాంటి వివిధ ప్రక్రియలతోబాటు ఆంధ్రవారపత్రిక, చందమామలను రూపుదిద్ది, జీవితాన్ని సమాజానికి ధారపోసిన రుషితుల్యుడు కొడవటిగంటి. ఆయన 1909 అక్టోబరులో జన్మించారు. కొడవటిగంటి కుటుంబరావు శాస్త్రీయ దృక్పథానికి తెలుగుజాతి జోహారులర్పిస్తూంది.

స్వాతంత్ర్య సమరయోధుడై "కొల్లాయి కట్టితేనేమి," "రథ చక్రాలు" లాంటి నవలలతో జాతిని జాగృతం చేసిన మహారథుడు మహీధర రామమోహనరావు–పాటనే పదునైన ఆయుధంగా మలిచి నైజాం నవాబును గడగడ లాడించిన ప్రజాకవి గాయకుడు సుద్దాల హనుమంతు. నాటి సాయుధపోరాట సమయంలో కమ్యునిస్టుపార్టీ సాంస్కృతిక విభాగానికి హనుమంతు నాయకత్వం వహించారు. జాతీయోద్యమ కార్యకర్తగా జీవితాన్ని ప్రారంభించి, కమ్యునిస్టుగా ఎదిగి, పల్లెపల్లె తిరిగి జానపద కళాకారుల నుంచి కళారూపాలను నేర్చి వాటికి వాడిని వేడిని సమకూర్చిన మాభూమి నాటకకర్త సుంకర సత్యనారాయణ. పైన చెప్పిన జనహితులందరూ శతజయంతి ప్రతిభామూర్తులే. వీరందరినీ జాతి నిండు మనసుతో సంస్మరించుకుంటూంది.

గురజాడ కలం నుంచి తొలి తెలుగు కథ "దిద్దుబాటు" 1910లో జాలువారింది. వారి అడుగుజాడలో తెలుగుకథ యీ నూరేళ్లలో చిలవలు పలవలుగా అల్లుకుంది. సరికొత్త పోకడలతో కథా సాహిత్యం సుసంపన్నం అయింది. గిడుగు వ్యవహార భాషోద్యమానికి నూరు వసంతాలు వచ్చాయి. వారి పలుకుబడి నేడు విశృంఖల విహారం చేస్తూంది. ఇదే వారికి నివాళి. "అవిశి పువ్వులు రెండు అందుకున్నవి నాకు–తుంచి నా సిగలోన తురిమిపోదువు గాని..." అంటూ బంగారు మామ పాటలు రాసిన కొనకళ్ల వెంకటరత్నం మంచి కథకుడు కూడా. ఇది ఆయన శతజయంతి సంవత్సరం కూడా. "మధుకీల" లాంటి చక్కని కావ్యాలు అందించిన మల్లవరపు విశ్వేశ్వరరావు నూరేళ్ల క్రితం జన్మించారు. ఆధునిక సాహిత్యానికి ఆద్యులుగా కీర్తి ప్రతిష్ఠలు పొందిన శ్రీరంగం నారాయణబాబు, ప్రత్యేక శైలితో ఎందరినో ప్రభావితం చేసిన కవిమిత్రుడు రోణంకి అప్పలస్వామి యీ సందర్భంలో స్మరణీయులు. ఈ కోవలోని వారే.

అలనాటి అత్యాధునికుడు తిక్కవరపు పట్టాభి రామిరెడ్డి వురఫ్ పఠాభి తన పన్‌చాంగమ్‌తో ప్రసిద్ధులు. "సంస్కార" చిత్ర దర్శక నిర్మాత. వెండితెరపై నవ్వుల పువ్వులు పూయించిన రేలంగి వెంకట్రామయ్య నూరువసంతాల వత్సరం కూడా యిదే. ఇంకా వైజ్ఞానిక, నాటక రంగాలలోనూ, యితర రంగాలలోనూ విశేష కృషి చేసిన శతజయంతి ప్రతిభలు మరెన్నో వుండి వుండచ్చు. అందరికీ సాహితీస్రవంతి హార్దిక నివాళులర్పిస్తూంది. ఆ మహామహుల స్ఫూర్తితో తెలుగుజాతి నూతన వైభవాన్ని సంతరించుకోగలదని ఆశిస్తున్నాం. మునివాకిట నిలబడివున్న నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతున్నాం.

**అతిథిసంపాదకులు**

C.P. Brown
ACADEMY

సాహితీ స్రవంతి

# విషయసూచిక...............


- ❖ సంపాదకీయం
- ❖ లేఖాస్రవంతి 6
- ❖ తెలుగు భాష- నిన్న, నేడు, రేపు : ఆచార్య బిరుదురాజు రామరాజు 9
- ❖ శ్రీ ఆండాళ్ తిరుప్పావై : ముళ్లపూడి వెంకటరమణ 12
- ❖ గోపీచంద్ సాహిత్యతత్త్వం : డా॥ యు.ఎ. నర్సింహమూర్తి 17
- ❖ మేలట్టూరు భాగవతమేళ నాటకములు : డా॥ ఉమారామారావు 23
- ❖ కొడవటిగంటి కుటుంబరావు-ఒక నివాళి : వేలూరి రామారావు 25
- ❖ కొనకళ్ల గొప్ప గేయరచయితే కాదు మంచి కథానిక రచయిత కూడా! : డా॥ వేదగిరి రాంబాబు 31
- ❖ సంఘర్షణ (అలనాటి కథ) : కొనకళ్ల వెంకటరత్నం 34
- ❖ పొగమంచు (కొత్త కథ) : తులసి బాలకృష్ణ 43
- ❖ ప్రముఖ విమర్శకుడిగా దువ్వూరి : ఆచార్య వెలమల సిమ్మన్న 48
- ❖ సంక్రాంతి (అలనాటి కవిత) : తెనుఁగులెంక తుమ్మల సీతారామమూర్తి 51
- ❖ ఖాళీ (కొత్త కవిత) : కె.శివారెడ్డి 53
- ❖ పాలగుమ్మి విశ్వనాథం గారితో 'ముఖాముఖి' : డి. సుజాతాదేవి 54
- ❖ కథకుడి ఆంతరంగికం : బుచ్చిబాబు 62
- ❖ 'దీపావళి'-బహుమతి పద్యాలు 65
- ❖ "రాగవైశాఖి" అనురాగరోచి : డా॥ వెలుదండ నిత్యానందరావు 68
- ❖ 'భువనవిజయం' సాహిత్యరూపకం : మల్లాది హనుమంతరావు 71
- ❖ పుస్తక సమీక్ష 73
- ❖ పత్రికాభాషలో కొత్తమలుపులు నేటి పరిణామం : డా॥ జె. చెన్నయ్య 77





'సాహితీ స్రవంతి'లో ప్రచురించిన రచనలు ఆయా రచయితల అభిప్రాయాలు మాత్రమే. సి.పి. బ్రౌన్ అకాడమీ వాటితో ఏకీభవించనవసరం లేదు.



**సాహితీ స్రవంతి**
సి.పి. బ్రౌన్ అకాడమీ, ది ఆల్ఫా ఫౌండేషన్,
104, నిర్మల్ టవర్స్, మెగాసిటీ-200, ద్వారకాపురి కాలనీ,
పంజాగుట్ట, హైదరాబాద్ - 500 082. (ఇండియా)